# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

17 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

శనివారం 30 డిసెంబర్ 2023


## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

– పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



వివరాలు 3లో

## ఘనంగా జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

- ఆటపాటలతో అలరించిన విద్యార్థులు
- అంబరాన్ని తాకిన వార్షికోత్సవ సంబరాలు
- విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి
- జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ సతీష్ కుమార్



వివరాలు 4లో

## ప్రజాభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తులు స్వీకరణ

: స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డి



వివరాలు 6లో

# ప్రజలకు మరింత చేరువలో... 'ప్రజాపాలన'

జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు అర్హులకు సంక్షేమ ఫలాలను అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. శుక్రవారం సదాశిపేట మండలం ఆరూర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి కలెక్టర్ శరత్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రజా పాలన కార్యక్రమం ప్రవేశపెట్టి అభయ హస్తం గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. జనవరి 6 వరకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. గృహలక్ష్మి, రైతు భరోసా, చేయూత, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలలో ఎవరికి ఏది అవసరం ఉందో దానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు లను ఉచితంగా ఇస్తున్నామని, జిరాక్స్ సెంటర్లలో,బయట ఎవరైనా అమ్మినట్లయితే తీసుకోవద్దని తెలిపారు. ఏదేని కారణం వల్ల గ్రామ సభలో దరఖాస్తు చేసుకోలేని వారు జనవరి 6వ తేదీ వరకు తమ దరఖాస్తులను గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందజేయవచ్చని ప్రతి దరఖాస్తుతో పాటు ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్ ప్రతులను జత చేయాలన్నారు. దరఖాస్తులో లేని అంశాలకు సంబంధించి ఏవేని దరఖాస్తులు ఉన్నట్లయితే, ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేశామని అట్టి దరఖాస్తులను అందులో ఇవ్వాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ మహిళలను బస్సులలో ప్రయాణం చేస్తున్నారా? డబ్బులు తీసుకుంటున్నారా? డబ్బులు లేకుండా టికెట్ ఇస్తున్నారా అని అడుగగా, టికెట్ ఇస్తున్నారు కానీ డబ్బులు తీసుకోవడం లేదని, ఉచితంగా ప్రయాణం చేస్తున్నామని మహిళలు నవ్వుతూ చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొందరు మహిళల నుండి దరఖాస్తులను స్వీకరించి, రసీదులను అందజేశారు. అనంతరం ఆయా కౌంటర్లు అన్నింటిని తిరిగి, కౌంటర్లలో సిబ్బంది పనితీరును, రిజిస్టర్లను దరఖాస్తులను పరిశీలించారు. ఎలాంటి ఇబ్బంది కలగకుండా సహకరించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలనే చేసి, సీఎం సందేశాన్ని చదివి ప్రజలకు వినిపించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి రవీందర్ రెడ్డి, సదాశివపేట ఎంపీడీఓ పూజ, తహసిల్దార్, సంబంధిత అధికారులు, గ్రామ సర్పంచ్ మధు, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు

## నిబంధనలు పాటించని... ప్రైవేటు ఆసుపత్రులపై కొరాడా

: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గాయత్రి దేవి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; శుక్రవారం నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జి. గాయత్రి దేవి మరియు సిబ్బంది ఆధ్వర్యంలో కంది గ్రామంలోని శ్రీ ధన్వంతరి హాస్పిటల్ కు పర్యవేక్షణకై వెళ్ళగా ఇట్టి ఆసుపత్రి లో డాక్టర్ , ఇజ్రాయెల్ ఎంబిబిఎస్ వారిపై అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గారు పర్యవేక్షణకు వెళ్ళినపుడు తేదీ 16-10-2023 నాడు మరియు తేది 29-12-2023 కూడా డాక్టర్ జె. గజానన్ రోగులకు వైద్యం చెయుచున్నారు. ఈ డాక్టర్ రోగులకు అవసరం లేకున్నా వివిధ రకాల పరీక్షలు చేయించుచున్నారు. ఇది వరకే డా. గజానన్ కి అల్లోపతిక్ వైద్యం చేయకూడదని హెచ్చరించిన కూడా మళ్ళీ అల్లోపతిక్ వైద్యం చేస్తున్నారు. రోగులను అడ్మిట్ చేసుకొని విద్యార్హత లేని వారితో అనగా ఇంటర్ చేసిన వారి తో ఫార్మని మరియు ఃం చేసిన వారిలో నర్సు గా నియమించుకొని రోగులకు వైద్యం చేయుచున్నారు. ఈ విధంగా రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఇట్టి ఆసుపాత్రిని మూసివేయడం జరిగింది. కావున జిల్లా లోని అన్ని ఆసుపత్రుల యాజమాన్యాలకు తెలియచేయడం ఏమనగా అర్హత లేని వారిలో వైద్యం చేయించినచో వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని ఆసుపత్రులను మూసివేయడం జరుగుతుంది. సంగరెడ్డి జిల్లాలో ఇప్పటివరకు అనుమతులు తీసుకోకుండా ఉన్న అల్లోపతిక్ మరియు ఆయుష్ ఆసుపత్రులు మరియు క్లినిక్ లు తేదీ 10-01-2024 లోపల ధరఖాస్తు చేసుకోవాలని నిబందనల ప్రకారం ఆసుపత్రుల మరియు క్లినిక్ లను నడుపుకోగలరాని మనవి. ఇట్టి కార్యక్రమంలో డా. గాయత్రి దేవి జిల్లా వైద్య శాఖ అధికారి, యం. ప్రసాద్ డెమో, మరియు ఎ. రవి సినియర్ అసిస్టెంట్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జా చేసి అక్రమ నిర్మాణం

● అధికారులు తూతూ మంత్రంగా చర్యలు ● తిరిగి యథేచ్ఛగా అక్రమ కాంపౌండ్ వాల్ గోడ నిర్మాణం

● ఆ ప్రక్కకు తొంగి చూడని అధికారులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పేదోడు తనకున్న 60 గజాలలో ఇంటి నిర్మాణం చేపడితే సవాలక్ష అనుమతులు కావాలని ఇబ్బంది పెట్టే అధికారులు, బడా బాబులు చట్టాన్ని తమ చుట్టంగా చూసే కబ్జాదారుల అక్రమ నిర్మాణాలకు మాత్రం అధికారులు ఎర్ర తివాచీ పరుస్తున్నారనే ఆరోపణలు నిత్య కృాఎత్యమయ్యాయి. కూకట్ పల్లి మండల పరిధిలోని ఆల్విన్ కాలనీ రెండవ ఫ్లేస్ బస్టాండ్ ఆనుకొని ఉన్న ప్రధాన రహదారిలోని సర్వే నెంబర్ 276 లో గల ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేసి భారీ నిర్మాణాన్ని చేపట్టారు. కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేసి అక్రమ నిర్మాణాన్ని చేపట్టిన అధికారులు ఆ పక్క కూడా చూడకపోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది. గతంలో స్థానికులు ఈ అక్రమ నిర్మాణం గురించి మేడ్చల్ జిల్లా కలెక్టర్, ఆర్డీవో, మండల అధికారులకు ఫిర్యాదు చేశారు. కబ్జాదారులు ఇచ్చే ఆమ్యామ్యాలకు అలవాటు పడిన అధికారులు తూతూ మంత్రంగానే కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేతలు జరిగిన మరుసటి రోజే అక్రమ నిర్మాణదారులు కూల్చివేసిన ప్రదేశం కనిపించకుండా పట్టాలను కప్పి, యదెచ్చుగా లోలోపల నిర్మాణం పూర్తి చేశారు. అక్రమ నిర్మాణదారులు మండలాధికారులకు అమ్యామ్యాలు అప్పగించి, రాత్రికి రాత్రి అపార్ట్మెంట్ చుట్టూ కాంపౌండ్ గోడ నిర్మాణం చేపట్టి నట్లు స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. మరోసారి మండలాధి కారులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోక



పోవడం పట్ల అధికారులకు అందాల్సినవి అంది ఉంటాయని స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర వీడి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూమిని కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# సరసమైన ధరలతో ఫర్నిచర్ అందిస్తున్న "రాయల్ ఫర్నిచర్"




హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఇంటికి ఫర్నిచర్ అనేది ఎంతో అవసరంగా మారింది. ప్రతి ఒక్కరు ఖర్చుకు వెనుకాడకుండా తమ తమ ఇండ్లలో ఫర్నిచర్‌తో ఎంతో అందంగా అలంకరించుకొని తీర్చిదిద్దుకుంటున్నారు. సోఫాలు, డైనింగ్ టేబుల్, మంచాలకు లక్షల్లో ఖర్చు పెట్టి విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. ఒకరిని చూసి ఒకరు ప్రెస్టేజీకి పోయి అప్పులు చేసి మరీ లక్షలు పోసి ఖరీదైన ఫర్నిచర్ కొనుగోలు చేయడం షరా మామూలు అయిపోయింది. ఇటువంటి పరిస్థి తుల్లో సామాన్యులకు తగ్గట్టుగా వారికి సరిపడే బడ్జెట్‌లో ఫర్ని చర్‌ను అందజేయడమే లక్ష్యమని రాయల్ ఫర్నిచర్ యజమాని సయ్యద్ షాహెద్ అంటున్నారు. వివరాల్లోకెళితే బోరబండ అల్లాపూర్ బ్యాంక్ కాలనీ మెయిన్ రోడ్డులో నెలకొల్పిన రాయల్ ఫర్నిచర్ షాప్‌కు వెళితే సామాన్యులకు తగ్గట్టుగా అన్ని రకాల ఫర్నిచర్ సోఫాలు, మంచాలు, డైనింగ్ టేబుల్, షోకేస్, కుర్చీలు వివిధ రకాలైన ఫర్నిచర్ సామానులు సరసమైన ధరలకు డిస్కౌంట్‌లతో అందించడానికి రాయల్ ఫర్నిచర్ షాప్ అందుబాటులో ఉంది. ఈసందర్భంగా షాప్ యజమానులు సయ్యద్ షాహెద్, సయ్యద్ సద్దామ్, సయ్యద్ సోహెల్‌లు మాట్లాడుతూ అందమైన, నాణ్యమైన ఫర్నిచర్‌ను ప్రజలకు అందించడమే మా లక్ష్యమని, లాభాపేక్షతో కాకుండా అందుబాటు ధరలతో ప్రతి పండుగలకు భారీ డిస్కౌంట్‌లతో అందిస్తున్నామని తెలిపారు. రాబోయే నూతన సంవత్సరం, సంక్రాంతి సంద ర్భంగా భారీ డిస్కౌంట్‌లతో అందిస్తున్నామని ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఈసందర్భంగా తెలిపారు.

# ప్రజల నుంచి అపూర్వ స్పందన

## కె.పి. విశాల్ గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ప్రజాపాలన సదస్సులకు ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తోందని యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని, గురుమూర్తి నగర్, రంగారెడ్డి నగర్, గాంధీనగర్ లో, 126 జగదిరిగుట్ట డివిజన్ పరిధిలోని దేవమ్మ బస్తి, జగద్గిరిగుట్ట వార్డ్ ఆఫీస్ రాజీవ్ గృాఎహకల్పలో యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ ప్రజా పాలన అభయహస్తం, ఆరు గ్యారెంటీల దరఖాస్తు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్హులైన పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలను కోరారు. దరఖాస్తు కేంద్రాలలో ప్రజలకు త్రాగడానికి మంచినీరు టాయిలెట్స్ సదుపాయాలు, క్యూ పద్ధతిలో వెళ్లడానికి భారీకేడ్ల ఏర్పాటు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తు కేంద్రాలలో, ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను తెలిపారు. ప్రజలు దరఖాస్తుల కోసం దళారుల వద్దకు పోకుండా, కేంద్రాలలో అధికారుల వద్ద ఉచితంగా పొందవచ్చునాని తెలిపారు. ఎటువంటి డబ్బులు చెల్లించవలసిన అవసరం లేదన్నారు. ఈ ప్రజాపాలన అభయ హస్తం, ఆరు గ్యారెంటీల దరఖాస్తు కేంద్రాలు వచ్చే నెల ఆరవ తేదీ వరకు కొనసాగుతాయని అన్నారు. ప్రజలు కాలనీ, బస్తీల వారిగా వారికి కేటాయించిన కేంద్రాలలో, తేదీలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతి రెండు నెలలకోసారి ఈ యొక్క ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 127 రంగారెడ్డి నగర డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెరిక శివ, గరిగే రమేష్, మహమ్మద్ పాషా, షేక్ బాబు మియా, మాజీ వార్డ్ మెంబర్ పాషా, ఇర్ఫాన్, శన్ను, 126 జగద్గిరిగుట్ట డివిజన్ మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కౌసల్య, దుర్గా ప్రసాద్, హనుమయ్య, దేవమ్మ, శ్రీదేవి, రుక్మిణి, లక్ష్మీ మాధురి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన సెంటర్లను పరిశీలించిన పి విజయ రెడ్డి



ఖైరతాబాద్ న్యూస్ : ఖైరతాబాద్ నియోజకవర్గంలోని హిమాయత్ నగర్ డివిజన్లో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సెంటర్లను పరిశీలించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి,ఖైరతాబాద్ నియోజకవర్గ కార్పొరేటర్,కంటెస్టెడ్ ఎమ్మెల్యే పి విజయ రెడ్డి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను కోరడం జరిగింది కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఈ నెల ఆరో తేదీ వరకు ప్రజా పాలన కార్యక్రమం

## బల్దియా అధికారుల వెల్లడి



చార్మినార్, మేజర్ న్యూస్: బహదూర్ వురా నియోజకవర్గంలోని దూద్ బౌలి డివిజన్లోని కమిటీ హాల్లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో బల్దియా అధికారులు రహీం, రమేష్, అరుణ తదితరుల బృాఎందం పాల్గొని లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం ఆరవ తేదీ వరకు ఉంటుందని వారు తెలిపారు. ఈ సదుపాయాన్ని కాలనీవాసులందరూ సద్వినియోగం చేసుకొని, దరఖాస్తులు తమకు అందజేయాలని వారు కోంరు

# ప్రజా పాలన పత్రాల స్వీకరణ



ఖైరతాబాద్ న్యూస్ : ఖైరతాబాద్ డివిజన్ లోని పంజాగుట్ట ప్రతాప్ నగర్ కమిటీ హాల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలు పత్రాలను ప్రజాపాలన సెంటర్ నుంచి ప్రజల దగ్గరి నుండి స్వీకరిస్తున్న సూపర్డెంట్ ఉప్పలయ్య .

# వినియోగదారులకు సేవలు అందించాలి

## శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : శుచి, శుభ్రత, నాణ్యత పాటిస్తూ వినియోగదారులకు మంచి సేవలు అందిస్తూ వారి మన్ననలు పొందాలని, వినియోగదారుల అభిరుచికి తగ్గట్టు నడుచుకోవాలని శంభీపూర్ క్రిష్ణ తెలిపారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ గండిమైసమ్మలో నూతనంగా ఏర్పాటు చేసిన తాజా టిఫిన్ సెంటర్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాన్యతమైన ఆహారని ప్రజలకు అందించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శంకర్ నాయక్, వావిలాల పాక్స్ వైస్ చైర్మన్ విద్యానంద్ రావు, నాయకులు రవీందర్ నాయక్, నాయకులు శ్రీశైలం, కుమార్ నాయక్, యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కొరకే ప్రజా పాలన

## – డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు

రామచంద్రాపురం మేజర్ న్యూస్ : రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ మునిసిపాలిటీలోని 3వ వార్డు, 4వ వార్డులలో శుక్రవారం ప్రజా పాలన కాంగ్రెస్ అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమాన్ని తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, తహశీల్దార్






సంగ్రంరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ మాణిక్యం, కొల్లూరు సీఐ సంజయ్ కుమార్ లతో కలిసి డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా పర్స శ్యామ్ రావు మాట్లాడుతూ.. నిస్సహాయులైన అర్హులు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను అందించాలన్న ముఖ్య ఉద్దేశ్యంతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభించిందని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించి అభయహస్తం ఆరు గ్యారెంటీలు అమలును అర్హులైన పేదలకు పారదర్శకంగా అందించాలనే ఉద్దేశ్యంతో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సరిత శ్రీనివాస్ రెడ్డి, పావని రవీందర్, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, జిల్లా మైనార్టీ కన్వీనర్ వాజీద్, కాంగ్రెస్ నాయకులు తూర్పు శ్రీనివాస్, వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒకరు దరఖాస్తు చేసుకోవాలి



జగదేవపూర్: మేజర్ న్యూస్ : ప్రజా పాలనలో ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దారు శ్రావణ్ కుమార్, సర్పంచ్ భానుప్రకాష్ రావు తెలిపారు. శుక్రవారం మండలంలోని తిగుల్ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమల కోసం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. గ్రామంలో ప్రతి కుటుంబం తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని దరఖాస్తుల స్వీకరణ జనవరి 6 వరకు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిటీసి మంజుల మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఐలయ్య, నాయకులు రాజు, బాలకృష్ణ రెడ్డి, కార్యదర్శి రాజగోపాల్, సీసీలు, విఓఏలు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# వెల్నెస్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ :సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పడినటువంటి వెల్నెస్ హాస్పిటల్ ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి యాజమాన్యనికి శుభాకాంక్షలు తెలిపిన గౌరవ శ్రీ బీజేపీ రాష్ట్ర నాయకులు పులిమామిడిరాజన్న గారు. తదనంతరం ఆసుపత్రి నిర్వాహకులు అతిథులను ఘనంగా సన్మానించడం జరిగింది. వారితో పాటు ఇట్టి ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి, యస్వంత్,రవిశంకర్, సాయి, యదన్న, శ్రీకాంత్, రవీందర్ రెడ్డి, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

## – పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




రామచంద్రాపురం మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల పథకాలను పకడ్బందీగా అమలు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు. శుక్రవారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వృద్ధులు, నిరక్షరాస్యులకు అవగాహన కల్పించి దరఖాస్తులు నింపడంలో సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సురేష్, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, గోవింద్, కుమార్ గౌడ్, ఐలేష్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు.

## –గుగ్గిల్ల ప్రజాపాలనలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

## –ఇథనాల్ పరిశ్రమను రద్దు చేసేల ఎమ్మెల్యే చొరవ చూపాలని విజ్ఞప్తి




బెజ్జంకి, సూర్యన్యూస్: ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ ఫలాలను అందిచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని గతంలో నిరుపేదలు ప్రభుత్వ కార్యాలయాలు,అధికారుల చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయారని.. పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు ఒరిగిందేమి లేదని మానకోండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని గుగ్గిల్ల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ సీతా లక్ష్మి అధ్వర్యంలో ప్రజాపాలన గ్రామ సభ ఏర్పాటుచేయగా ప్రత్యేక అధికారి రాఘవ రెడ్డి,ఎంపీడీఓ దమ్మని రాము ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరవ్వగా గ్రామ కాంగ్రెస్ నాయకులు డప్పు చప్పుల్లతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలోఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడారు.నియంత పాలనకు స్వస్తి చెప్పి ప్రజా పాలన సాగించే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి పట్టం కట్టిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.గత ప్రభుత్వంలో ప్రజలు నిర్భంధమైన జీవనం సాగించారన్నారు.ప్రతి నిరుపేదకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందించడానికి శాయశక్తుల కృషి చేస్తానని స్పష్టం చేశారు.సంక్షేమ పథకాల్లో పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని ప్రజలు మధ్యవర్తులను నమ్మవద్దని తెలిపారు.గ్రామస్తుల నుండి ప్రజాపాలన దరఖాస్తులను సంబంధిత అధికారులతో కలిసి ఎమ్మెల్యే స్వీకరించారు.అనంతరం మాజీ మండలాధ్యక్షుడు చెప్యాల శ్రీనివాస్,గ్రామాధ్యక్షుడు తిప్పరవేణి బాబు,నాయకుడు బోయిని ప్రశాంత్ పలువురు నాయకులు ఎమ్మెల్యే సత్యనారాయణను గజమాలతో సత్కరించి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఎంపీటీసీ కొమిరే మల్లేశం,ఉప సర్పంచ్ తిరుపతి,అయా శాఖల అధికారులు, గ్రామస్తులు హజరయ్యారు.

### ఇథనాల్ పరిశ్రమను రద్దు చేయాలని...



గ్రామ శివారులో నిర్మించ తలపెట్టిన ఇథనాల్ పరిశ్రమ నిర్మాణ అనుమతులను రద్దు చేయాలని ఎంపీటీసీ కొమిరే మల్లేశం, గ్రామస్తులు ఎమ్మెల్యే కవ్వంపల్లిని విజ్ఞప్తి చేశారు.ఇథనాల్ పరిశ్రమ నిర్మాణానికి అనుమతులు గత ప్రభుత్వం మంజూరీ చేశారని పరిశ్రమ నిర్మాణం వల్ల గ్రామస్తులకు కలిగే ప్రయోజనాలు,దుష్ప్రయోజనాలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేసిన అనంతరం తగు చర్యలు తీసుకుందామని సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని గ్రామస్తులు సంయమనం పాటించాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**– పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

రామచంద్రాపురం: గ్రామ దండోరా న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల పథకాలను పకడ్బందీగా అమలు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు. శుక్రవారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వృద్ధులు, నిరక్షరాస్యులకు అవగాహన కల్పించి దరఖాస్తులు నింపడంలో సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సురేష్, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, గోవింద్, కుమార్ గౌడ్, ఐలేష్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే ప్రభుత్వం

- ఇదే ప్రజా పాలన ఉద్దేశం
- ఆరు గ్యారెంటీల పథకాలను ప్రజలకు అందే విధంగా చూడాలి
- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి



మేజర్ న్యూస్,నంగునూర్:-ననీగునూర్ మండల పరిధిలోని గట్లమల్యాల, కొండంరాజపల్లి,తిమ్మాయిపల్లి, కొనయిపల్లి గ్రామాలలో శుక్రవారం జరిగిన ప్రజాపాలన అభయ హస్తం గ్యారంటీలో భాగంగా పథకాల అమలు కోసం ఏర్పాటు చేసిన దరాకాస్తుల స్వీకరణ కార్యక్రమము నిర్వహించారు, ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఆరిపోతకాల గ్యారంటీ కార్యక్రమం దిగ్విజయం చేయవల్సిన భాద్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తది అని పేర్కొన్నార ఎప్పుడైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు కోరుకున్న ప్రజా పాలనను కోనసాగిస్తుందని స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇచ్చిన ఇందిరమ్మా యిండ్లు, రేషణకార్డులే నిదర్శనం అని అన్నారు. నాడు రచ్చబండ కార్యక్రమం ద్వారా సంక్షేమ పథకాలను అందించినం నేడు ప్రజా పాలన గ్రామసభల ద్వారా అందిస్తు ఎప్పుడైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని నిరూపించుకున్నామని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు మాట ఇచ్చినట్టుగానే, ప్రమాణ స్వీకారం రోజునే అభయహస్తం ఆరు గ్యారంటీల ఫైలుపై తొలి సంతకాన్ని చేసి ఘనంగా కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బాగు శ్రీకాంత్ యాదవ్,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గాండ్ల రమేష్, గోనెపల్లి శివ ప్రసాద్ గౌడ్,నాయకులు,దాసరి కిషన్,కుసుమభ రాజేశం,లక్ష్మణ్,రాజు, అనీల్, శ్రీకాంత్, మోతేకాని కనకయ్య, జనార్దన్, మహేష్, వెంకటేష్,కొల్పుల బలకిష, తడ్కపల్లి సుధాకర్, గడ్డం కరుణాకర్, ముక్క సాగర్, తో పాటు తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు నిరుపేదల పాలిట వరంగా మారాయని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.శుక్రవారం జిన్నారం మండల తహసిల్దార్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 25 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన 25 లక్షల రూపాయల చెక్కులు, గతంలో కురిసిన భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయిన 30 మంది బాధితులకు మంజూరైన 96 వేల రూపాయల నష్టపరిహారాన్ని ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్,ఎంపీపీ రవీందర్ గౌడ్, బొల్లారం మున్సిపల్ చైర్మన్ కొలన్ రోజా బాల్ రెడ్డి,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు,కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి, వెంకటేష్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు రాజేష్, బొల్లారం మున్సిపల్ అధ్యక్షులు, కౌన్సిలర్ వి.హనుమంత్ రెడ్డి, ఆయా గ్రామాలు సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా అయోధ్య శ్రీరాముని అక్షింతల కలశాల శోభాయాత్ర

- ఆదర్శమూర్తి శ్రీరాముని బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలి...
- ఆర్ఎస్ఎస్ మెదక్ విభాగ్ కార్యవాహ బోల నాగభూషణం



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : అయోధ్య శ్రీరాముని అక్షింతల కలశాల ఊరేగింపు యాత్ర పెద్ద శంకరంపేట లో శుక్రవారం అంగరంగ వైభవంగా కొనసాగింది.. పెద్ద శంకరంపేట లోని విఠలేశ్వర మందిరం నుండి రామాలయం వరకు శ్రీరాముని అయోధ్య కళాశాలను ఊరేగింపుగా భక్తులు తీసుకువెళ్లి రామాలయంలో వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు చేశారు.. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ మెదక్ విభాగ్ కార్యవాహ బోల నాగభూషణం మాట్లాడుతూ కుటుంబ విలువలను కాపాడిన శ్రీరాముని బాటలో పయనించి రామరాజ్య స్థాపన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.. శ్రీరాముడిని ఆదర్శంగా తీసుకొని అన్నదమ్ములు కుటుంబాలు మంచి మార్గంలో పయనించాలన్నారు.. ప్రతి ఒక్కరి గుండెల్లో శ్రీరాముడిని శ్రీరామ మందిరాన్ని ఆవిష్కరించుకొని సనాతన ధర్మం కోసం పాటుపడాలన్నారు.. పెద్ద శంకరంపేట మండల పరిధిలోని అన్ని గ్రామాలకు అయోధ్య రాముని అక్షింతలను వితరణ చేయడంతోపాటు ప్రతి ఇంటికి అక్షింతలు కరపత్రం అయోధ్య ఆలయ పత్రాన్ని అందించాలన్నారు.. ఈ కార్యక్రమంలో పేట రామాలయ అధ్యక్షులు గుజ్జరి కనకరాజు.. కోశాధికారి కందుకూరి రవీందర్ ఎంపీపీ జంగం శ్రీనివాస్ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ.. వైస్ ఎంపీపీ లక్ష్మి రమేష్ ఎంపీటీసీలు దత్తు వీణ సుభాష్ గౌడ్.. మండల బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్.. గ్రామ పెద్దలు అన్నారం సత్యనారాయణ .. సర్వేశ్వర్ భుగుడాల సాయిలు.. నర్సింలు చారి.. సుధీర్. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర పేట బాధ్యులు జైహింద్ రెడ్డి సీతారామారావు .. వీరప్ప.. రవి వర్మ . సతీష్ గౌడ్ సర్వేశ్వర్ కృష్ణమూర్తి.. మధు .. విశ్వేశ్వర్.. సంతోష్ కుమార్ శైలేష్ ఆయా గ్రామాల నుండి అధిక సంఖ్యలో యువకులు పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ పోచమ్మ తల్లి మందిరం పునరనిర్మాణ పనులను ప్రారంభించిన సంగారెడ్డి శాసనసభ్యులు శ్రీ చింత ప్రభాకర్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలంలోని మద్దికుంట గ్రామంలో పోచమ్మ తల్లి మందిరం పునర్నిర్మాణం పనులను ప్రారంభించిన సంగారెడ్డి శాసనసభ్యులు శ్రీ చింతా ప్రభాకర్ గారు చింత ప్రభాకర్ గారు మాట్లాడుతూ మందిర నిర్మాణాలు మానసిక ఉల్లాసానికి ప్రతితి మందిరాల లొ పూజలు భజనలు జరుగుతూ ఉంటే ఎల్లప్పుడూ ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని ఇట్టి కార్యక్రమంలో పాల్గొని పనులను ప్రారంభించినందుకు ఎంతో సంతోషిస్తున్నానని మద్దికుంట గ్రామ ప్రజలు నాపై చూపిన ఆదరాభిమానాలు నేను ఎన్నటికీ మర్చిపోలేనని గ్రామ ప్రజలను భక్తులనుదేశించి అన్నారు ఈ పోచమ్మ తల్లి దీవెనలతో గ్రామ ప్రజలు నియోజకవర్గ ప్రజలు కూడా ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నాను అని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సమీనా అంజుమ్ ఎంపీపీ తొంట యాదమ్మ కిష్టయ్య సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడిల సుధీర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పెద్ద గొల్ల ఆంజనేయులు అరి పొద్దీన్ ఎంపిటిసి అల్లం లలిత సర్పంచ్ అశోక్ సొసైటీ ఉపాధ్యక్షులు పాండు నాయక్ డైరెక్టర్ విట్టల్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ అరిఫ్ మాజీ ఎంపిటిసి శివకుమార్ బిఆర్ఎస్ నాయకులు మరకల రాజు సురేష్ గ్రామ శాఖ అధ్యక్షులు పాషా గ్రామ పెద్దలు యాదయ్య తుల్జారెడ్డి హరీష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

- ఆటపాటలతో అలరించిన విద్యార్థులు
- అంబరాన్ని తాకిన వార్షికోత్సవ సంబరాలు
- విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి
- జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ సతీష్ కుమార్



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ లో జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ 3వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.శుక్రవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా కనుల పండుగ వాతావరణం లో నిర్వహించారు.జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ సతీష్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేశారు.2023 వ సంవత్సరపు వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతు విద్యార్థులు విద్యార్థి దశ నుంచే లక్ష్యాలను నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.నేటి శాస్త్ర సాంకేతిక రంగాలలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యా బోధన అంశాలను చేపడుతున్నమన్నారు.అనంతరం జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ కోఫౌండర్, ప్రిన్సిపాల్ స్మిత భోగరాజు,వైస్ ప్రిన్సిపల్ డి. నాగమణి మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్ననాటి నుంచే ప్రణాళిక బద్ధంగా చదివితే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని పేర్కొన్నారు. చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని విద్యార్థులకు సూచించారు విద్యార్థులు విద్య తోపాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి.ఈ కార్యక్రమంలో జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ కో ఫౌండర్,ప్రిన్సిపాల్ స్మిత భోగరాజు, వైస్ ప్రిన్సిపాల్ డి. నాగమణి,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ద్వారానే సంక్షేమ పథకాలు

### ఆరు గ్యారెంటీల అమలు



మేజర్ న్యూస్, రాయపోల్: తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరు గ్యారెంటీల ప్రజా పాలన కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచనల మేరకు ఈనెల 28 నుండి ప్రారంభమైన ప్రజా పాలన కార్యక్రమాన్ని ఈరోజు రాయపోల్ మండలం కేంద్రంతో పాటు తిమ్మకపల్లి, అనాజిపూర్, మంతూర్ గ్రామాలలో ప్రజాపాల కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ ఏడిఏ బాబు నాయక్ మాట్లాడుతూ ప్రజలందరూ ప్రభుత్వ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు .కాంగ్రెస్ ప్రభుత్వం అభయహస్తం ప్రజా పాలన పేరుతో ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాలు ఆరు గ్యారెంటీలు అన్ని అమలు జరుగుతాయని ప్రజలందరూ దరఖాస్తులు జనవరి 6 వరకు సమర్పించవచ్చని కౌంటర్ కేంద్రాల వద్ద ప్రజలకు ఎలాంటి అసౌకర్యాల గురికాకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మున్నయ్య, ఏపీఎం దుర్గాప్రసాద్, ఏపీవో, రాయపోల్ గ్రామ సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివ కుమార్, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం, ఆశాలు, ఐకెపి వివోఏలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు.. అండగా ఉంటా..

### – బిఆరెస్ పార్టీ మహారాష్ట్ర స్టేట్ ఇంచార్జ్ కల్వ కుంట్ల వంశిధర్ రావు



సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్:పార్టీ కార్యకర్తలు ఎవరూ అధైర్య పడొద్దని, తాము అధికారంలో ఉన్న లేకపోయినా అండగా ఉంటామని బీఆర్ఎస్ పార్టీ మహారాష్ట్ర స్టేట్ ఇంచార్జ్ కల్వకుంట్ల వంశిధర్ రావు అన్నారు. ఇటీవల ఆటో బోల్తా పడి గాయపడిన సిద్దిపేట ఆటో యూనియన్ ప్రెసిడెంట్ కృష్ణ ను శుక్రవారం పట్టణం లోని సురక్ష హాస్పిటల్ లో కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు , ఆటో యూనియన్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగం ప్రదేశంలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

### సంగారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి

గురువారం రోజున సంగారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి సంగారెడ్డి పట్టణంలోని పలు ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ పెట్రోలింగ్ లో భాగంగా కొంతమంది వ్యక్తులు బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తూ ఉండడంతో వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు న్యాయస్థానం ముందు హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. అలాగే ఎవరైనా సరే మద్యం ఇతర మత్తు పదార్థాలు సేవిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సంగారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు.



## తెలంగాణలో రాక్షస పాలన పోయి,సుపరిపాలన వచ్చింది

- ఇందిరమ్మ రాజ్య స్థాపనకు పునాది ప్రజాపాలన కార్యక్రమం
- మా ప్రభుత్వం అనునిత్యం ప్రజలకోసం పనిచేసే ప్రజా పాలన సర్కార్
- బొల్లారం మున్సిపల్ లోని పలు వార్డులలో ప్రజాపాలన (6 గ్యారెంటీ ల ) ధరఖాస్తు స్వీకరణ కార్యక్రమం
- ముఖ్య అతిథిగా హాజరైన వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:తమది గడీల సర్కార్ కాదు ప్రజల సర్కార్... అనునిత్యం ప్రజల కోసం పనిచేసే సర్కార్ అన్నారు.పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ నేత బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ( 6 గ్యారెంటీ ల శ్రీ ధరఖాస్తు స్వీకరణ కార్యక్రమం 2వ రోజు సందర్భంగా బొల్లారం మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు ఎస్సీ కాలనీ,14వ వార్డు వినాయక్ నగర్,20,21 వ వార్డులు వెంకట్ రెడ్డి నగర్ కాలనీలలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాలకు ఆయన హాజరై ప్రజలకు ప్రజాపాలన ప్రత్యేకతను పూసగుచ్చినట్టు వివరించారు.6 గ్యారెంటీలు తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్షగా పనిచేస్తాయని, ఈ యజ్ఞంలో అర్హులందరూ భాగస్వాములు కావాలని, ప్రభుత్వ పథకాలకు యజమానులు 4 కోట్ల తెలంగాణ ప్రజలు అని అన్నారు.రాబోయే కాలంలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల ద్వారా మరింత చేరువవుతామని, అదే తమ ప్రభుత్వ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,కాంగ్రెస్ నాయకుల,కార్యకర్తల ధ్యేయమని వ్యాఖ్యానించారు. రాచరిక,రాక్షస,కులాహంకార పాలనను తుంగలో తొక్కి,ఇందిరమ్మ రాజ్య స్థాపనకు నడుం కట్టారని తెలంగాణ ప్రజానికాన్ని ఆయన కొనియాడారు.కుల,మత,వర్గ,వర్ణాలకు,పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ 6 గ్యారెంటీలు అర్హులందరికీ అందజేస్తామని తెలిపారు. కావున ఎవ్వరు ఖంగారు పడకుండా జాగ్రత్తగా ధరఖాస్తు చేసుకోవాలని, అధికారులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి ,ఆర్ ఓ శ్రీధర్ ఆయా వార్డుల కౌన్సిలర్లు వి. చంద్రారెడ్డి, నిహారిక వరప్రసాద్ రెడ్డి, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది,వివిధ శాఖల అధికారులు, రాజశేఖర్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణలో పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహ



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని సింగీతం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల అమలులో భాగంగా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో గురువారం నాడు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను తీసుకుని రిసిప్ట్ ఇవ్వడం జరిగింది,

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో మొదటి గ్యారెంటీ మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించడం జరిగిందని,మిగతా ఐదు గ్యారెంటీ లను ప్రజలకు తెలియజేస్తూ గురువారం 28వ తేదీ నుండి జనవరి 6వ తేదీ వరకు ఆయా గ్రామాల గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది,6వతేది తర్వాత కూడా మండల ఆఫీసు లలో దరఖాస్తులను ఇవ్వవచ్చు అని ప్రజలకు సూచించారు, అలాగే సింగీతం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది, ఎవరికైనా ఆరోగ్యం బాగలేకపోతే మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలుపుతూ, మధ్య మధ్యలో ఛలోక్తులు విసురుతూ అందరిని నవ్వించడం జరిగింది అంతకముందు మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు కుటుంబం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి ఘనంగా సన్మానం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు అంజయ్య, ఎంపీపీ మమత అశోక్,జడ్పీటీసీ ల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ పాటిల్, ఎంపీటీసీ నిరంజన్,సింగీతం గ్రామ సర్పంచ్ సంతోష్ పాటిల్,,,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బాలాజీ నర్సింలు,యూత్ అధ్యక్షుడు ప్రభాకర్, వివిధ గ్రామాల సర్పంచ్ లు,ఎంపీటీసీలు,జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జహీరాబాద్ ఆర్డీవో వెంకట్ రెడ్డి,బీసీ వెల్ఫేర్ స్పెషల్ ఆఫీసర్ జగదీష్, ఎంపీడీఓ వెంకటేశం, సీనియర్ అసిస్టెంట్ రాంకిషన్,పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది మరియు మండల నాయకులు,కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దామోదరని కలిసిన అందోల్ ప్రెస్ క్లబ్

### సమస్యలు పరిష్కరించాలని వినతి



అందోల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను శుక్రవారం ఆందోల్ ప్రెస్ క్లబ్ సభ్యులు సంగారెడ్డి లోని ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి, పుష్పచ్చం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులకు బస్సులో ఉచిత ప్రయాణం చేసేలా చర్యలు తీసుకోవాలని, అర్హులైన జర్నలిస్టులకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలని వారు కోరారు. అంతేకాకుండా అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాంబాబు, ప్రధాన కార్యదర్శి సంజీవ్ కుమార్, గౌరవదక్షుడు సంతోష్ లతోపాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## తూప్రాన్ మండలంలో విజయ వంతంగా రెండవ రోజు ప్రజా పాలన

***ధాతర్ పల్లి, మల్కాపూర్, కిష్టాపూర్, వెంకటాయపల్లి లో భారీ స్పందన***

తూప్రాన్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజాపాలన కు తూప్రాన్ మండలం లో భారీ స్పందన లభించింది. స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీఓ అరుంధతి నేతృత్వంలో ప్రజాపాలన రెండవ రోజు శుక్రవారం దాతర్ పల్లి, మల్కాపూర్ లలో జరిగిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం విజయ వంతం అయ్యింది. అలాగే మరో స్పెషల్ ఆఫీసర్ ఎమ్మార్వో విజయలక్ష్మి అధ్వర్యంలో కిష్టాపూర్, వెంకటాయపల్లి లలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమం సైతం విజయ వంతం అయ్యింది. ప్రజల నుంచి అరు గ్యారెంటీ పథకాల పై దరఖాస్తు లు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ లో సర్పంచ్ పోచయ్య, ఎంపిటిసి సంతోష్ రెడ్డి, నాయకులు కిష్టారెడ్డి, రవి, శ్రీశైలం, అహమ్మద్ లు పాల్గొనగా వెంకటాయపల్లి లంబ రమేష్, మల్కాపూర్ లో సర్పంచ్ మహాదేవి, నవీన్, ఉప సర్పంచ్ అంజనేయులు గౌడ్, ఎంపిటిసి వెంకటమ్మ, వార్డు సభ్యులు, యూత్ నాయకులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# అయోధ్యనుండి వచ్చిన శ్రీ రాముల వారి

## అక్షింతల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : జనవరి 22న అయోధ్యలో శ్రీ రాములవారి ప్రాణప్రతిష్ట రోజు ప్రతి హిందువు దీపావళి జరుపుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు సంగారెడ్డి నియోజకవర్గ బీజేపీ అసెంబ్లీ ఇంచార్జి పూమామిడి రాజన్నగారు పేర్కొన్నారు. శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య నుండి వచ్చిన పూజిత అక్షింతలను సంగారెడ్డిలో అయోధ్యనుండి వచ్చిన అక్షింతలను కళశాలలో నింపి స్వామివారికీ ప్రత్యేక పూజలు నిర్వహించి సంగారెడ్డి పట్టణ పురవిధుల గుండా అయోధ్య రాముల వారి అక్షింతలను మంగళ వాయిద్యాలతో పుర వీధుల గుండా, భజన కీర్తనలు పాడుతూ ఊరేగించారు తదనంతరం పులిమామిడి రాజన్నగారు మాట్లాడుతూ అయోధ్యలో భవ్య రామ మందిర నిర్మాణం ప్రతి ఒక్క హిందువు కల అని అన్నారు. అయోధ్య నుండి తీసుకువచ్చిన పూజిత అక్షింతలు సంగారెడ్డి నియోజకవర్గంలో ప్రతి ఇంటి గడపగడపకు ప్రతి హిందూ ఇంటికి చేరవేస్తామన్నారు. జనవరి 22న అయోధ్యలో జరుగబోయే రాముని ప్రాణ ప్రతిష్ఠ రోజు తమ పూజా గదిలో పూజాది కార్యక్రమాలు చేసి పూజిత అక్షంతలు తమ తలపై వేసుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో బీజేపీ నాయకులు ద్వారక రవి, కొండాపురం జగన్,కసినివాస్,యస్వంత్,,పవన్, ప్రభాకర్, పిట్టల రమేష్,తిరుమల్,శ్రీనివాస్, దీపక్సెట్ , హరీష్ రాము, నందు, సోము,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి

–ఘనంగా కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం
–గ్రామ శాఖ అధ్యక్షుడు చెక్కల కృష్ణ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



జగదేవపూర్,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యమైతుందని కాంగ్రెస్ పార్టీ బిజీ వెంకటాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు చెక్కల కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా జగదేవపూర్ మండల బిజీ వెంకటాపూర్ గ్రామంలో 138 కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బీజీ వెంకటాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చెక్కల కృష్ణ ఆధ్వర్యంలో గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాగతం కోసం పార్టీలో ఎందరో మహానుభావులు శ్రమించారని అంతేకాకుండా మహాత్మాగాంధీ, బి .ఆర్ అంబేద్కర్ సభ్యులు గా సభ్యులుగా ఉండి దేశానికి సేవ చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో , గ్రామ సర్పంచ్ మంజుల రమేష్,వార్డ్ మెంబర్ వెంకటేష్ , అంజమ్మ మల్లేష్, జగదేవపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అరిగే భాను, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, చెక్కల నరేష్, చెక్కల సుధాకర్, పొకల నర్సింలు, చెక్కల నరసింహులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు నీల సురేష్, డాక్టర్ బలరాం ,వెంకటేష్, దేవేందర్ నవీన్ ,ప్రవీణ్ ,కనకయ్య ,నవీన్, తుమ్మ స్వామి, నీల రమేష్, బాలమల్లు, సోషల్ మీడియా అధ్యక్షులు బాలు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు,

## ప్రజా పాలన కాంగ్రెస్ అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన పురపాలక సంఘం చైర్మన్ కొలన్ రోజా బాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:నిస్సహాయులైన అర్హులు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను అందించాలన్న ముఖ్య ఉద్దేశ్యంతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం బొల్లారం పురపాలక సంఘం చైర్మన్ కొలన్ రోజా బాల్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించరు. బొల్లారం పురపాలక సంఘంలో 19 వ వార్డు పోచమ్మ బస్తి,1వ వార్డ్,12వ వార్డ్ లలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించి అభయహస్తం ఆరు గ్యారెంటీలు అమలును అర్హులైన పేదలకు పారదర్శకంగా అందించాలనే ఉద్దేశ్యంతో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నామని తెలిపారు. బొల్లారం మున్సిపల్ లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు పది రోజులు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి,ఆర్ ఓ శ్రీధర్, మున్సిపల్ వైస్ చైర్మన్ అంతి రెడ్డి అనిల్ రెడ్డి, కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి,మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు పి. జైపాల్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ నిర్మలారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్, మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్ బి. సంధ్య జయపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాండు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,వైద్య సిబ్బంది, విద్యుత్ సిబ్బంది, ఏ ఎన్ యం లు స్థానిక వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజాభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తులు స్వీకరణ : స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రం నారాయణఖేడ్ నియోజకవర్గంలో నిస్సహాయులైన అర్హులు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను అందించాలన్న ముఖ్య ఉద్దేశ్యంతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభించిందని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా అభయహస్తం ఆరు గ్యారెంటీలు అమలును అర్హులైన పేదలకు పారదర్శకంగా అందించాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నామని తెలిపారు. అనంతరం కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి, మండల అధికారులు, పార్టీ నాయకులు ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభించారు. ప్రజా పాలనపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని, స్పెషల్ అధికారికి, డిపివోకు ఫోన్ మాట్లాడుతూ ఏలాంటి సమస్యలు తలెత్తేకుండా ప్రజల చొరువచూపాలన్నారు. నియోజకవర్గంలో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ శుక్రవారం నుండి జనవరి 6వ తేదీ వరకు పది రోజులు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. నారాయణఖేడ్, కల్హేర్, సిర్గాపూర్, నాగల్ గిద్ద, మానూర్, కంగ్టి, నిజాంపేట మండలాల పరిధిలోని గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయస్వామి ప్రధమ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్: సంగారెడ్డి నియోజక వర్గం సంగారెడ్డి మండలం గంజిగూడెం గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై హనుమంతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజన్న గారు. తదనంతరం వారు మాట్లాడుతూ ఈ రోజు ఆంజనేయస్వామి వారి వార్షికోత్సవ వేడుకలకు హాజరు కావడం ఎంతో సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో భగవన్నామ స్మరణ చేయడం ఎంతో శుభ సూచికమన్నారు. ప్రతి ఒక్కరూ హిందూ ధర్మ పరిరక్షణకై పాటుపడాలని పిలుపునిచ్చారు ప్రతి ఒక్కరూ ఆంజనేయస్వామి నడిచినటువంటి ధర్మ మార్గంలో నడుస్తూ ఆ స్వామి వారి కృపకు పాత్రులు కావాలని పేర్కొన్నారు హనుమంతుడి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా జీవించాలని ఆ స్వామి వారిని కోరుకున్నట్లు వారు తెలపడం జరిగింది. తదనంతరం గ్రామస్తులు రాజన్న గారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలోబిజెపి నాయకులు, యాదగిరి, జంగన్న,హరీష్, సోమశంకర్ మరియు గ్రామస్తులు గుడాల కుమార్,గుంతపల్లి బాల్ రాజ్,చంద్రయ్య,సింగం యాదయ్య,విష్ణు,దశరథ్,అనిల్,చంద్రశేఖర్,ఆనంద్,శ్రీనివాస్,మల్లేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో కొనసాగుతున్న ప్రజాపాలన.



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమనీ పెద్ద శంకరంపేట మండల పరిధిలోని బూరుగుపల్లి బుజరాన్ పల్లి.. టింకటి.. గ్రామాలలో శుక్రవారం నిర్వహించారు.. ఈ సందర్భంగా అధికారులు ప్రజల వద్ద నుండి గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గ్రేసీ బాయ్ డిటి శ్రీనివాస్ ఆర్ ఐ శరణప్ప.. ఎంపీటీసీ కోణం అనిత విట్టల్.. సర్పంచ్లు బూరెమ్మ విట్టల్ సుధాకర్ సరితా మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న తూర్పు నిర్మల జగ్గారెడ్డి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్: మెలిగిరి పేట్ గ్రామంలోఈరోజు శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి గారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలకు సంబంధించి అర్హులైన పేదలందరూ దరఖాస్తులు చేసుకోవాలని ఆమె తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఆరు గ్యారెంటీలు అందేలా చూస్తానని ఆమె తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారులను ప్రజల వద్దకు తీసుకరావడమే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యం

### ఓబిసి అధ్యక్షులు గజ్వేల్ శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః అధికారులను ప్రజల వద్దకు తీసుకరావడమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్ష్యమని కాంగ్రెస్ ఓబిసి అధ్యక్షులు గజ్వేల్ శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని 9వ డివిజన్‌లో శుక్రవారం రెండో రోజు జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో వారు పాల్గోన్నారు. ప్రజల నుంచి దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ..10 ఏళ్లు బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనకు శ్రీకారం చుట్టిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హ మీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ప్రజాపాలన సభలను ప్రజలు సద్వీనియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గోన్నారు.

# ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు భూ ఆక్రమణలపై డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు ఫిర్యాదు

### - బహుజన ప్లాట్ ఓనర్స్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జి.గోపాలావు



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : ప్రస్తుతం మంచిర్యాల ఎమ్మెల్యేగా గెలిచిన ప్రేమ్ సాగర్రావు తాము కట్టుకున్న ప్లాట్లలోని నిర్మాణాలను కూల్చి వేస్తూ ,ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఉద్యోగ్ ,దళిత బహుజన ప్లాట్ ఓనర్స్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జి.గోపాల్ రావు ,ఇతర సభ్యులు డిప్యూటి సిఎం బట్టి విక్రమార్కను తన నివాసంలో శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటి సిఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన మల్లు బట్టీ విక్రమార్కను శాలువ,పూలమాలలతో సత్కరించి ,అభినందించారు.ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్రావు పది సంవత్సరాలుగా చేసిన భూకబ్జాల పత్రాలు,తెలంగాణ హైకోర్టు ఇచ్చిన సమగ్ర నివేధికను డిప్యూటి సిఎంకు అందజేశారు.మేడ్చెల్,మల్కాజిగిరి జిల్లా సరిహద్దులోని వంపుగూడా గ్రామంలోని 62 ఏకరాల భూముల్లో వేసిన వెంచర్లో ప్లాట్స్ కొనుగోలు చేశామని తెలిపారు.ఈ భూముల సర్వే నెంబర్లు వరుసగా 639,643.644,647,648,654 ఉన్నాయని వెల్లడించారు.ప్లాట్లలో తాము కట్టుకున్న నిర్మాణాలను సైతం తన అనుచరులతో కూల్చి వేశాడని డిప్యూటి సిఎంకు వివరించారు. తమను సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామి ఇచ్చినట్లుగా ఉద్యోగ్,దళిత బహుజన ప్లాట్ ఓనర్స్ సొసైటీ ప్రధానకార్యదర్శి జి.గోపాల్రావు తెలిపారు.

# లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి బాక్స్ కల్వర్ట్, వరద నీటి కాల్వ నిర్మాణ పనులను

### పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : అభివృాఎద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరెకపూడి గాంధీ అన్నారు. రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా రూ. 4 కోట్ల రూపాయల అంచనావ్యయం తో చేపడుతున్న బాక్స్ కల్వర్ట్, వరద నీటి కాల్వ నిర్మాణం పనులను ఎమ్మెల్యే గాంధీ శుక్రవారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షం పడుతున్న ప్రతిసారి లింగంపల్లి అండర్ బ్రిడ్జి నీటితో నిండిపోవడం వలన పరిసర ప్రాంత ప్రజలకు, వాహన దారులకు , ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను పరిగణలోకి తీసుకుని శాశ్వత పరిష్కారం దిశగా అండర్ బ్రిడ్జి నుండి వరద నీటి కాల్వ, బాక్స్ కల్వర్ట్ నిర్మాణం పనులు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్,శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు యాదగిరి గౌడ్, జనార్దన్ రెడ్డి,పద్మారావు,నటరాజ్ ,గోపాల్ యాదవ్, గడ్డం రవి యాదవ్, కోయ్యడ లక్ష్మణ్ యాదవ్, సుభాష్ రాథోడ్ దితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులు అందజేసి..పథకాలను సద్వినియోగం చేసుకోండి

### పురానాపుల్ డివిజన్ కార్పొరేటర్ సున్నం రాజమోహన్



చార్మినార్, మేజర్ న్యూస్: పురానాపూల్ డివిజన్లో ఏర్పాటుచేసిన ప్రజా పాలన కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ సున్నం రాజమోహన్ లబ్ధిదారులకు ఆరు గ్యారెంటీ పథకాల దరఖాస్తు ఫారాలను అందజేశారు ఈ కార్యక్రమంలో మజ్లీస్ నాయకులు ప్రమోద్ కుమార్ జైన్. అంజద్ ఖాద్రి, హబీబ్ ఖురేషీ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ తమ డివిజన్ ప్రజలందరూ ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యానికి పథకాలను దరఖాస్తు చేసి సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు

# సాయి నగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్



హయత్ నగర్ మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ లోని సాయి నగర్ కాలనీలో శుక్రవారం కాలానీ వాసులతో కలిసి స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కార్పొరేటర్ కు పలు సమస్యలపై వివరించగా, అధికారులతో సమీక్షించి సమస్యల పరిష్కారం దిశగా కృాఎషి చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కందిగూడలో మండల పూజకు హాజరైన పరమేశ్వర్‌రెడ్డి



కాప్రా సర్కిల్ కందిగూడలోని శ్రీ మహంకాళి నల్లపోచమ్మ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మండల పూజా ఘనంగా జరిగింది. శుక్రవారం జరిగిన మండల పూజకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ బాధ్యుడు మందుముల పరమేశ్వర్రెడ్డి, కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంజి రెడ్డి గారు,గరిక సుధాకర్ గారు, డివిజన్ అద్యక్షులు నాగ శేషు గారు, పాకాల రాజు గారు ,అల్లూరయ్య ,శ్రీధర్ రెడ్డి, లింగంపల్లి రామకృాఎష్ణ ,టిల్లు యాదవ్, నాగరాజ్, విట్టల్, సాయి కిరణ్ యాదవ్,లింగం, రాకేశ్ యాదవ్,శివ, పవన్,రాజు, సతీష్,శ్రీకాంత్ తదతరులు పాల్గొన్నారు.

# శ్రీద వరాళి చదలవాడ కూచిపూడి రంగప్రవేశం ఆకట్టుకునేలా ..

## హాజరైన భారత మాజీ ఉప రాష్ట్రపత్రి ఎం.వెంకయ్యనాయుడు



హైదరాబాద్, మేజర్ న్యూస్: నవయువ ప్రతిభ అద్దుకున్న భారతీయ సంప్రదాయం...కాలాలకతీతమని చాటిచెప్తూ నవ కాంతులీనింది. కనువిందైన కూచిపూడి నృాఎత్యం కట్టిపడేసింది. డా.రామినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారి ఆడిటోరియంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన శ్రీద వరాళి చదలవాడ కూచిపూడి రంగప్రవేశం ఆద్యంతం ఆకట్టుకుంది. వినాయక నిను విన అంటూ విఘ్ననాయకుని అనుగ్రహం కోరుతూ ఆ యువ కూచిపూడి నర్తకి తొలి నాట్య ప్రదర్శన ప్రారంభమైంది. సంగీత సామ్రాజ్య సంచారినీవని సరస్వతీదేవిని స్తుతిస్తూ సాగింది, సొగసుగా మృాఎదంగ తాళంలో త్యాగరాయ కీర్తనకు నర్తనగా జతయింది. కళయా యశోదె తరంగమై చిన్నికృాఎష్ణుని, తల్లి యశోదల అనుబంధంలా ఊయలూగింది. సత్యభామ లేఖకు నృాఎత్యాక్షరాలై మెరిసింది. తిల్లానా అంటూ కృాఎష్ణ అనురాగలీలకు అద్దం పట్టింది. వగలాడిజావళిలో జాణతనంపై అసూయను రంగరించింది...అలా అలా తన్మయత్వంలో ఓలలాడిస్తూ...శివపంచాక్షరి మంగళం పాడింది. ఆద్యంతం అలరించేలా సాగిన ఈ ఆరంగేట్రం అహుతుల హర్షధ్వానాలు అందుకుంది. పుట్టగానే పరిమళించినట్టు అలరించిన శ్రీదపై ప్రశంసల జల్లు కురిసింది. యువ నర్తకిని తీర్చిదిద్దిన ఆమె గురువు కళారత్న ఎ.బి.బాలకొండలరావు అభినందనలు అందుకున్నారు. అంతకు ముందు ముఖ్య అతిధిగా హాజరైన భారత మాజీ ఉప రాష్ట్రపత్రి ఎం.వెంకయ్యనాయుడు, విశిష్ట అతిధి తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు , మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ పార్లమెంట్ సభ్యులు రఘు రామ క్రిష్ణంరాజు కూడా మాట్లాడారు. అనంతంరం రామినేని ఫౌండేషన్ ఛైర్మన్ ధర్మప్రచారక్ రామినేని మాట్లాడుతూ విదేశాల్లో నివసిస్తూ కూడా భారతీయ సంప్రదాయ నృాఎత్యరీతుల పట్ల మక్కువతో సాధన చేస్తున్న శ్రీద లాంటి యువతులు ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని, అలాంటివారిని ప్రోత్సహించడంలో తమ సంస్థ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి డిఆర్డీఓ మాజీ ఛైర్మన్ డా.సతీష్రెడ్డి, సినీ దర్శకులు కె.రాఘవేంద్రరావు, మాజీ కేంద్ర విజిలెన్స్ కమిషనర్ కె.వి.చౌదరి, సినీ నృాఎత్యదర్శకులు కె.వి.సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు.

# బండారు లక్ష్మారెడ్డికి ఘన సన్మానం



ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ బండారు లక్ష్మారెడ్డి గారిని కాపు కులాల ఐక్యవేదిక అధ్యక్షులు శ్రీ రెడ్డి శ్రీనివాస్ రావు గారి ఆధ్వర్యంలో ఘనం గా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కాప్రా కాపు కులాల అభివృాఎద్ధికి, భవన నిర్మాణానికి సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరడం జరిగింది. దీనికి ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు మరియు కుల పెద్దలతో కలిసి పూల బొకే, శాలువాలు మరియు దండలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ దాసరి ప్రసాద్, కోశాధికారి వి నాగు, మాజీ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు జీవిఎన్ రావు, నానాజి, ఎల్ కె నాయుడు, వులి సత్యనారాయణ, కొల్లా రామారావు, ఉంగరాల నాయుడు, జయరాం ప్రసాద్, శేషు, కొండేటి బాలు, రవికుమార్, బాబు సీఏ, మరియు తదితర కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్‌స్కూల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో
# సెయింట్ జాన్స్ హైస్కూల్‌కు ప్రథమ స్థానం




సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: ఇంటర్ స్కూల్ ఫుట్ బాల్ టోర్నమెంట్‌లో సెయింట్ జాన్స్ హైస్కూల్ కు ప్రథమ స్థానం దక్కింది. పూర్తి వివరాలు లోకి వెళితే కొద్దీ రోజులుగా జరుగుతున్న ఇంటర్‌స్కూల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో సెయింట్ జాన్స్ హిహ్గ్ స్కూల్ విజేతగా నిలిచి, మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. టోర్నమెంట్ అంతటా జట్టు యొక్క అసాధారణ ప్రదర్శన మైదానంలో వారి అంకితభావాన్ని, జట్టుకృషిని, సంకల్పాన్ని ప్రదర్శించింది. ప్రారంభ మ్యాచ్‌ల నుండి తీవ్రమైన ఫైనల్స్ వరకు, సెయింట్ జాన్స్ హై స్కూల్ అద్భుతమైన స్థాయి అథ్లెటిసిజాన్ని ప్రదర్శించింది, ప్రత్యర్థి పాఠశాలలను మించిపోయింది. మరియు ప్రేక్షకుల ప్రశంసలను పొందింది. టోర్నమెంట్‌లో చెరగని ముద్ర వేసిన వ్యూహాత్మక ఆటలు, ఖచ్చితమైన పాస్‌లు మరియు విస్మయం కలిగించే గోల్‌లతో విజయానికి మార్గం సుగమం చేయబడింది. సెయింట్ జాన్స్ హైస్కూల్ ప్రత్యర్థి పాఠశాల్లతో తలపడటంతో ఛాంపియన్‌షిప్ మ్యాచ్ క్రీడా నైపుణ్యానికి ఒక దృశ్యం. ఆటగాళ్ళు తమ నైపుణ్యాలు, సంకల్పం మరియు వ్యూహాత్మక పరాక్రమాన్ని ప్రదర్శించారు, ఫలితంగా గోరు ముద్దలు మరియు చిరస్మరణీయమైన ఎన్‌కౌంటర్ జరిగింది. సెయింట్ జాన్స్ హైస్కూల్‌కు చివరి విజిల్ ఒక చారిత్రాత్మక ఘట్టంగా గుర్తించబడింది, వారు మొదటి-స్థానం ట్రోఫీని కైవసం చేసుకున్నారు. మరియు విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు మద్దతుదారుల ఆనందోత్సాహాలతో తమ విజయాన్ని జరుపుకున్నారు. సెయింట్ జాన్స్ హై స్కూల్ యొక్క కోచింగ్ స్టాఫ్ మరియు ప్లేయర్‌లు ప్రిపరేషన్‌లో వారి అవిశ్రాంత ప్రయత్నాలకు, క్రమశిక్షణ, జట్టుకృషి మరియు శ్రేష్ఠత సంస్కృతిని పెంపొందించినందుకు ప్రశంసించబడ్డారు. ఈ విజయం పాఠశాలకు కీర్తిని తీసుకురావడమే కాకుండా ఔత్సాహిక క్రీడాకారులకు మరియు భావి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది. ప్రిన్సిపాల్ శ్రీమతి రీచల్ అనిత సుదీర్, కరస్పాండెంట్ సెల్వరాజ్ లు ఈ విజయం పట్ల ఎనలేని గర్వాన్ని వ్యక్తం చేస్తూ, ఈ విజయం మా విద్యార్థులు, కోచ్‌లు మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరి కృషి మరియు అంకితభావానికి నిదర్శనం అని అన్నారు. ఇది సెయింట్ జాన్స్ హైస్కూల్ స్ఫూర్తిని మరియు మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. విద్యా మరియు అథ్లెటిక్ విజయాలు రెండింటినీ పెంపొందించే సమగ్ర వాతావరణాన్ని పెంపొందించడం గర్వాంగా ఉందన్నారు. ఈ మైలురాయిని సాధించడంలో సమిష్టి కృషిని అభినందిస్తూ, మొత్తం పాఠశాల సంఘం ఈ చారిత్రాత్మక విజయాన్ని జరుపుకోవడంలో చేరింది. సెయింట్ జాన్స్ హైస్కూల్ సిద్దిపేట ఇంటర్‌స్కూల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో ఛాంపియన్‌గా నిలిచిన కీర్తిని ఆనందపరుస్తుంది, ఈ విజయం విద్య మరియు క్రీడల యొక్క అన్ని కోణాల్లో రాణించాలనే పాఠశాల యొక్క నిబద్ధతను గుర్తు చేస్తుంది.

# ప్రజా పాలనకు అనన్య స్పందన

## ప్రజలకు చెరువగా ప్రజాపాలన



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీలోని ప్రజా పాలన అభ్యాసం 6 గారెంటీల దరఖాస్తుల స్వీకరణ సజావుగా సాగుతుందని మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి సంగీత పేర్కొన్నారు తూప్రాన్ పట్టణంలోని శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని పాల్గొని ఆమెతోపాటు జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ, ప్రజా పాలన కార్యక్రమాన్ని పరిశీలించారు అనంతరం ప్రతి ఒక్కరూ కుటుంబంలో తెల్ల రేషన్ కార్డు ఆధార్ కార్డు అనుబంధం చేసి ఒకే దరఖాస్తులో ఆర్ గ్యారంటీలకు సంబంధించిన వారాలు అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్కరూ ప్రజా పాలనలో పాల్గొని తమ సమస్యలను పరిష్కారం చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ సంగీత తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాజమైనుద్దీన్, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర గౌడ్, వైస్ చైర్మన్ అందాల శ్రీనివాస్, వార్డ్ కౌన్సిలర్, తూప్రాన్ మండలంలోని తూప్రాన్ తాసిల్దార్ మహాలక్ష్మి, ఎంపీడీవో అరుంధతి ఆధ్వర్యంలో మండలంలోని గ్రామాలలో ప్రజా పాలన 6 గ్యారంటీ సంబంధించిన తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టంగా చేపట్టిన అభ్యాసం గ్యారంటీ దరఖాస్తులను స్వీకరించారు. కిష్టాపూర్ సర్పంచ్ పోచయ్య, వెంకటయ్య పల్లి లంబ వెంకటమ్మ, ఎంపీటీసీ సంతోష్ రెడ్డి, దాతరపల్లి, మల్కాపూర్, గ్రామ సర్పంచ్ మన్నే మహాదేవి, నవీన్ ఉపసర్పంచ్ ఆంజనేయులు గౌడ్,

# ప్రజాపాలన కార్యక్రమ ఏర్పాట్లు, పనితీరును
# పరిశీలించిన ప్రత్యేక అధికారి సంగీత ఐఏఎస్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ;. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ లో భాగంగా రెండవ రోజైన శుక్రవారం ప్రజా పాలన ప్రత్యేక అధికారిణి సంగీత ఐఏఎస్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రమేష్ తో కలిసి తూప్రాన్ మున్సిపాలిటీలోని మూడవ వార్డు , చేగుంట మండలంలోని పులిమామిడి గ్రామంలో దరఖాస్తుల స్వీకరణ, ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురుషులకు , మహిళలకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఒకే కుటుంబం లోని సభ్యులు అందరికీ రేషన్ కార్డు లేకపోయినా వారి తల్లిదండ్రుల రేషన్ కార్డు లో నమోదై వున్నా పేర్లను బట్టి ,తల్లిదండ్రుల రేషన్ కార్డు నెంబర్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు . ఆరు గ్యారంటీలకు ఒకే దరఖాస్తులో అర్జీ పెట్టుకోవచ్చని తెలిపారు . పురపాలక వార్డులలో, గ్రామలలో మహిళలకు , పురుషులకు వేర్వేరు కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజా పాలన కార్యక్రమానికి ప్రజల మంచి స్పందన వస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 6' గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలనితెలిపారు . ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దరఖాస్తులను స్వీకరిస్తూ, దరఖాస్తులను నింపేందుకు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని అధికారులకు ఆదేశించారు. ఏదేని కారణం వల్ల గ్రామ సభలో దరఖాస్తు చేసుకోలేని వారు, జనవరి 6వ తేదీ వరకు తమ దరఖాస్తులను గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందజేయవచ్చని , ప్రతి దరఖాస్తుతో పాటు ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్ ప్రతులను జత చేయాలన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు , అందేవిధంగా పనిచేయడమే ప్రభుత్వ అధికారుల లక్ష్యమని అన్నారు . ఏర్పాటు చేసిన ధరఖాస్తు కౌంటర్లను ఆమె పరిశీలించారు. దరఖాస్తు దారులకు తప్పనిసరిగా రశీదు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ రమేష్ (ఎల్ బి ) మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజా పాలన దరఖాస్తు కేంద్రాలను పకడ్బందీగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తున్నామని, లబ్ధిదారులకు కావలసిన అన్ని దరఖాస్తులు సంబంధిత కేంద్రాలలో సిద్ధంగా ఉంచామని, ప్రజాపాలన సభలలోనూ వీటిని ఉచితంగా అందించడం జరుగుతోందని ఆమెకు వివరించారు, ప్రతి కౌంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జంలా నాయక్ , మున్సిపల్ చైర్మన్ రమేష్ గౌడ్ , వైస్ చైర్మన్ శ్రీనివాస్ , , ఆర్ డి ఓ జయచంద్ర , మున్సిపల్ కమిషనర్ , చేగుంట తహసీల్దారు గియాస్ ఉన్నీసా బేగం , కమ్యూనిటీ హెల్త్ అధికారి బాల నర్సయ్యా , ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనకు స్పందన

## ప్రజలకు చెరవగా ప్రజాపాలన




తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీలోని ప్రజా పాలన అభ్యాసం 6 గారెంటీల దరఖాస్తుల స్వీకరణ సజావుగా సాగుతుందని మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి సంగీత పేర్కొన్నారు తూప్రాన్ పట్టణంలోని శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని పాల్గొని ఆమెతోపాటు జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ , ప్రజా పాలన కార్యక్రమాన్ని పరిశీలించారు అనంతరం ప్రతి ఒక్కరూ కుటుంబంలో తెల్ల రేషన్ కార్డు ఆధార్ కార్డు అనుబంధం చేసి ఒకే దరఖాస్తులో గ్యారంటీలకు సంబంధించిన ఫారములు అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్కరూ ప్రజా పాలనలో పాల్గొని తమ సమస్యలను పరిష్కారం చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ సంగీత తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాజమైనుద్దీన్, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర గౌడ్, వైస్ చైర్మన్ అందాల శ్రీనివాస్, వార్డ్ కౌన్సిలర్, తూప్రాన్ మండలంలోని తూప్రాన్ తాసిల్దార్ మహాలక్ష్మి, ఎంపీడీవో అరుంధతి ఆధ్వర్యంలో మండలంలోని గ్రామాలలో ప్రజా పాలన 6 గ్యారంటీ సంబంధించిన తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టంగా చేపట్టిన అభ్యాసం గ్యారంటీ దరఖాస్తులను స్వీకరించారు. కిష్టాపూర్ సర్పంచ్ పోచయ్య, వెంకటయ్య పల్లి లంబ వెంకటమ్మ, ఎంపీటీసీ సంతోష్ రెడ్డి, దాతరపల్లి, మల్కాపూర్, గ్రామ సర్పంచ్ మన్నే మహాదేవి, నవీన్ ఉపసర్పంచ్ ఆంజనేయులు గౌడ్, మల్కాపూర్ కెసిఆర్ ఫోటో లేదని బ్యానర్ తొలగించిన చేసిన టిఆర్ఎస్ నాయకులు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీ పథకాల సంక్షేమ పథకాలను సంబంధించిన బ్యానర్ చించేసిన టిఆర్ఎస్ నాయకులు స్పెషల్ ఆఫీసర్ గా ఎంపీడీవో అరుంధతిని ఈ ప్రజా పాలన దురుసుగా మాట్లాడాలని ఆమె తెలిపారు, అక్కడికి వెంటనే చేరుకొని ఎస్సై శివానందం బ్యానర్ చించేసి వ్యక్తులను సమదాయించి పంపించారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్యానర్ పెట్టారు,